# ప్రసంగము 8
## యేసు ప్రభువు రాత్రి భోజనమును స్థాపించుట:
# "ఇది నా శరీరము"
## (1 కొరింథీయులకు 11:23-26; లూకా 22:19 చూడుము)

ఎడ్డీ క్లోయెర్

ఆదరింపబడు ఏ ఇతర మానవుడైనను అలంకరింపబడిన దాని కంటెను యేసు భిన్నముగా అలంకరింపబడి యున్నాడు. ఆ అలంకరణ ఏమిటి? మన పాపముల కొరకు తనను తాను బల్యర్పణ గావించుటకొనుటకు సిద్ధపాటుగా, వీపుపై ప్రాణాంతకమైన కొరడాతో దెబ్బలుతిన్నాడు. ఆయన మన రక్షణ నిమిత్తము చేసిన సాహసోపేతమైన కృత్యమునకు కృతజ్ఞతగల హృదయములు ఆయనపై కురిపించాల్సిన ప్రశంసలకు బదులుగా, అనాగరికమైన జనసమూహము చేత అసభ్యకరముగా ఎగతాళి చేయబడ్డాడు. రాచఠీవి గల రాచత్వ వస్త్రముల స్థానంలో, ఊదా రంగు వస్త్రములు ధరింపజేయబడ్డాడు. ఆయన పట్టాభిషేకము చేయబడుచున్నాడన్నట్లుగా తలపై ముళ్ల కిరీటము ధరింపజేయబడినది, ఆయన చేతిలో రాజదండమునకు బదులుగా రెల్లు ఉంచబడినది. ఆయన యొక్క దొరతనం నిష్కారణంగా దూషింపబడినది, ఆయన పరాక్రమమును సూచించుచు భుజములపై నుండు చిహ్నములు ఆయన చేతుల్లోను కాళ్లలోను ద్వేషపూరితమైన మేకులతో చేయబడిన గాయముల మచ్చలై యుండినవి. ఒక తుది మెరుగుగా, రోమా సైనికుని చేతిలోని బల్లెముతో తన ప్రక్కలో బోరియచేయు లోతైన గాయము చేయబడినాడు.

నీతి నిమిత్తము యేసు శిక్షింపబడిన చందమున ఎవరును ఎప్పుడైనను శిక్షింపబడలేదు, మరియు ఎప్పుడైనా చేయబడిన ఇతరమైన ఏ బలియాగమైనను చేయని ఇంతటి నిత్య హితమును ఆయన చేసిన బలియాగము సమకూర్చినది. "ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము" అని మన ప్రభువు మేడ గదిలో చేసిన సంక్షిప్తమైన ప్రకటనలో (ఆంగ్లములో తొమ్మిది, తెలుగులో, ఆరు మాటలు గలవు) ఆయన మరణమునకు సంబంధించిన ప్రధాన సత్యములు కలవు.

*"ఇది నా శరీరము."* ఈ మాటల్లో మన ప్రభువు దాల్చిన నరావతారమును మనము చూచుచున్నాము. "నరావతారము" అను ఈ మాటకు ఏదో ఒక దానిపై శరీరమును ధరింపజేయుట – దానికొక శరీరమును అమర్చుట లేక ఒక భౌతిక రూపమునిచ్చుట అనునది సామాన్య అర్థము. ప్రతి భవనము ఎవరో ఒక భవనరూపశిల్పి కనిన స్వప్నమునకు ఇవ్వబడిన ఒక అవతారమై యున్నది. యేసు క్రీస్తు నరావతారి అయ్యాడనంటే కుమారుడైన దేవునికి ఒక శరీరము ధరింపజేయబడినదని అర్థము. "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె, మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14).

యేసు జననము మరియు సిలువ మరణము మిక్కిలి అభేద్యమైన విధంగా కలిపి కట్టబడినవై యున్నవి. ఆయన జననములో, కుమారుడైన దేవుడే ఒక శరీరమును ధరించాడు. ఆయన మరణములో, ఆయన శరీరము సిలువకు మేకులతో కొట్టబడుట ద్వారా మన కొరకు ఆయన తన శరీరమును అర్పించుకొన్నాడు. "కాబట్టి, ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు. 'బలియు అర్పణయు నీవు కోరలేదు గాని, నాకొక శరీరమును అమర్చితివి' అని చెప్పుచున్నాడు" (హెబ్రీయులకు 10:5). శరీరమును ధరించుట యనునది లేనట్లయితే, సిలువ వేయబడుట యనునది లేదు.

*"ఇయ్యబడినది."* ఈ మాటల్లో మనము ఆయన చేసిన బలియాగమును చూచుచున్నాము. "ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు; మన పాపములకు మాత్రమేకాదు, సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు" (1 యోహాను 2:2).

గొప్ప బలియాగముల ద్వారా మాత్రమే లోకమునకు గొప్ప దీవెనలు ఇవ్వబడగలవు. ఈ లోకములోని అధిక సంఖ్యాకులు "స్వయం సంరక్షణ" అను సూత్రమును ఆధారం చేసికొని జీవించుచున్నారు. కానీ వారి స్వప్రయోజనముల కంటే విశిష్టమైన లక్ష్యములకే ఇష్టపూర్వకముగా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చిన వారి ద్వారా లోకము నిమిత్తము గొప్ప అనుకూల అంశదానములు చేయబడినవి. దేవునికి తన డబ్బిచ్చేవాడు. "దేవా, ఇదిగో నా ధనము. దానిని నీకర్పించుకొనుచున్నాను" అని చెప్పగలడు. ప్రేషితోద్యమ పొలములోనికి ప్రవేశించు తమ కుమారుని/కుమార్తెను దీవించు తల్లిదండ్రులు, "దేవా, ఈ బిడ్డ మేము మా కుటుంబములో నుండి మీకివ్వగలుగుచున్న ఒక భాగము మాత్రమే" అని చెప్పగలరు. దేవుని రాజ్యములో సేవచేయుచు అలసి సొలసియున్న ప్రతి పనివాడు, కృశించిపోవుచున్న తన శరీరమును చూచుకొంటూ, "దేవా, ఇది మీ కొరకు ఇయ్యబడిన నా శరీరము" అని చెప్పగలడు.

ఏదిఏమైనా. క్రీస్తు సిలువ మరణము మాత్రమే ఎప్పుడైనా చేయబడగల ఒక యథార్థమైన బలియాగమై యున్నది. మనము జీవించుచున్న ఈ లోకమును చూచుచూ ఆయన, "ఇది మీ కొరకు ఇయ్యబడిన నా శరీరము" అని చెప్పగలడు. సిలువ మీద దేవుని కుమారుని చేత అర్పింపబడిన బలియాగము కంటె ఇతరమైన మరి యే బలియాగములోనైనను రక్షణ లేదు. "ఏలయనగా ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీయులకు 10:4).

*"మీ కొరకు."* ఈ మాటల్లో మనము క్రీస్తు చేసిన పాప ప్రాయశ్చిత్తమును చూచుచున్నాము. యేసు మరణము నా కొరకే అనునది ఆయన మరణములో గల ఆశ్చర్యకరమైన సత్యమై యున్నది. కైసరు ఔగుస్తు మరణము నాకు సంబంధించినది కాదు. ఆయన ఒక హింసాత్మకమైన చావు చచ్చాడు, కానీ ఆయన నా కొరకు చావలేదు. ఒక అన్వేషకుడు. రాబర్ట్ స్కాట్ మరణము, నాకు సంబంధించినది కాదు. ఆయన ఆర్కిటిక్ ప్రాంతమునకు చేసిన అన్వేషణా సాహస యాత్రకు మూల్యము చెల్లించాడు, కానీ ఆయన నా పాపముల నిమిత్తమైన అపరాధ రుసుమును చెల్లించలేదు. పౌలు అన్య జనుల ప్రదేశములలో సువార్తను ప్రకటించుటకు ధైర్యముగలవాడై యుండెను గనుక ఆయన ఒక హతసాక్షిగా మరణించాడు; కానీ ఆయన క్రీస్తు నిమిత్తము మరణించాడు, నా కొరకు కాదు. యేసు కేవలము ఒక పరాక్రమశాలిగా లేదా ఒక హతసాక్షిగా మరణించలేదు, కానీ ఆయన నా

కొరకైన బలియాగాముగా మరణించాడు. “మన తండ్రియైన దేవుని చిత్తప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి, విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను” (గలతీయులకు 1:4). మనము “మీ కొరకు” అను ఈ రెండు మాటలను అవగాహన చేసికొననట్లయితే, మనము సిలువ యొక్క ప్రాముఖ్యతను గ్రహించలేము.

మనము కూడుకొని యున్న గదిలోనికి ఒకరు పరుగెత్తుకొని వచ్చి, “... ఫలానా బ్యాంకులో భారీ మొత్తము జమచేయబడినది” అని చెప్పినట్లయితే, అది మనలను అంతగా ప్రభావితము చేయదు. ఎందుచేతనంటే ఈ విధంగా బ్యాంకుల్లో డబ్బులు జమచేయబడుట రోజువారీ మామూలు పనులే. ఏదిఏమైనా, ఎవరో ఒకరు మన దగ్గరకు వచ్చి, “... ఫలానా బ్యాంకులో మీ కొరకు భారీ మొత్తము జమచేయబడినది” అని చెప్పినట్లయితే, అప్పుడు మనకు కలిగే ఆనందానికి అవధులుండవు. ఈ రెండు ప్రకటనలలోను గల వ్యత్యాసము “మీ కొరకు” అను రెండు మాటల్లో కనబడుచున్నది.

క్రైస్తవమునకు ఆయవుపట్టు యేసు తన అపొస్తలులతో, “ఇది మీ కొరకు ఇయ్యబడిన నా శరీరము” అని మేడ గదిలో చెప్పిన మాటల్లో దాగియున్నది. ఈ తొమ్మిది (ఆంగ్గములో) మాటలు యేసు మరణము యొక్క అర్థమేమైయున్నదో మనకు నిరంతరము జ్ఞాపకము చేయుచునే యుండును.

జిజ్ఞాస కలిగియుండిన జనసమూహము, ఆధ్యాత్మిక విలువల గూర్చిన అవ్యక్తచేతనముతో, “ఆయన మరణించాడు” అని పలికినది. ప్రజల పెద్దలు ఇవే మాటలు పలికారు. పిలాతు ఇవే మాటలు పలికాడు. యేసు సిలువవేయబడుటను పర్యవేక్షణ చేయుచుండిన శతాధిపతి ఇవే మాటలు చెప్పాడు. సద్దూకయ్యులు ఇవే మాటలు పలికారు. పరిసయ్యులు ఇవే మాటలు పలికారు. కయప ఇవే మాటలు పలికాడు. యేసు వారి రాజకీయ విమోచకుడై యుండునని నిరీక్షించుచుండినవారు ఇవే మాటలు పలికారు. దూరము నుండి వెంబడించుచుండిన స్త్రీలు ఇవే మాటలు పలికారు. యేసునుబట్టి వారి ఆశలు పెంచుకొని నిరాశచెందిన శిష్యులు ఇవే మాటలు పలికారు. “ఆయన మరణించాడు” అను పదజాలములోని ఏ మనుష్యుడైనను ఆలోచించగల అతి గొప్ప పరమార్థమును యేసు మరణించుచుండిన సమయంలో ఎవరైనా గాని కొంచెము కూడ గుర్తెరుగలేదు: నరావతారము, బలియాగము, మరియు దేవుని కుమారుని ద్వారా కలుగుచుండిన మన పాపముల ప్రాయశ్చిత్తము.